విశాలాంధ్ర
అనకాపల్లి
సోమవారం 18, నవంబర్, 2024

ఉత్తమ ఉపాధ్యాయునికి సత్కారం

విశాలాంధ్ర - పరవాడ: ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన పరవాడ మండలం భరణికం పంచాయతీ బాపడుపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కె.గంగాధర్‌కు ఘన సత్కారం లభించింది. ఆదివారం విశాఖలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రాయూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్, సెంచూరియన్ యూనివర్సిటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు, నాగార్జున యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బాలమోహన్‌దాస్, విశాఖ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్‌లు జ్ఞాపికను అందజేసి గంగాధర్‌ను శాలువాతో సత్కరించారు.

గ్రంథాలయ వారోత్సవాలలో పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర - పాయకరావుపేట: 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వ హించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ పుస్తక ప్రదర్శన ప్రారంభించారు. అలాగే సంగీత విభావరి అన్నమయ్య సంకీర్తనలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్వీ రత్న, పంచాయతీ వార్డు సభ్యురాలు నారపరెడ్డి పద్మావతి, ఎస్.సీతారామయ్య, తాళ్లరావు, వెంకటేష్, అచ్యుతరావు, రామచంద్రరావు, షేక్ సలీం, ఇన్‌చార్జ్ గ్రంథాలయ అధికారి వామాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

భూమి కాలువ రైతులతో సమావేశం

విశాలాంధ్ర - పాయకరావుపేట: సాగునీటి సంఘాల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కూటమి పార్టీల నాయకులు గ్రామాలలో తిరుగుతూ రైతులతో సమావేశం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం మండలంలోని నామవరం గ్రామంలో భూమి కాలువకు చెందిన ఆయకట్టు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూ నీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట నగేష్, గెద్దం బుజ్జి, గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు, గెద్దం కన్నబాబు, ఇసరపు తాతారావు, బొంది కాశీ విశ్వనాథ్, పల్యాల లచ్చబాబు, గెద్దం చైతన్య, వేముల వెంకటేశ్వ రరావు, కురందాసు శివ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక శ్రమదానం

విశాలాంధ్ర - కె.కోటపాడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా శ్రీ రావులమ్మ బిల్డింగ్ కనస్ట్రక్షన్ నిర్వాహకులు కన్నూరు సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం సామూహిక శ్రమదానం నిర్వహించారు. ఈనెల 23న భగవాన్ సత్యసాయిబాబా 99వ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న సందర్భంగా రామ సత్యసాయి ఆలయ ప్రాంగణంలో పరిసరాలను భవన నిర్మాణ కార్మికులు శు భ్రం చేశారు. అందుకు గాను 70 మంది నిర్మాణ కార్మికులకు సత్యసాయి సేవా సంస్థల జిల్లా సహ సమన్వయకర్త కన్నూరు అప్పలనాయుడు గృహోపకరణాలు అందజేశారు.

దివ్యాంగులకు రాయితీపై బస్సు పాస్‌లు

విశాలాంధ్ర - చోడవరం: దివ్యాంగ సోదరులకు ఏ.పీ.ఎస్.ఆర్టీసీ. ఓ శు భవార్త తెలియజేసింది. ఇకనుండి ప్రతి బుధవారం అనకాపల్లి ఆర్టీసీ బస్సు డిపో వద్ద ఉదయం పది గంటలకు అర్హులైన దివ్యాంగులకు 50శాతం రాయితీతో బస్సు పాసులు మంజూరు చేస్తామని ఓ ప్రకటనలో తెలియజేశారు. బస్సు పాసులు పొందడానికి కావలసిన పత్రాలు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఒక ఆఫ్ ఫొటో, జెరాక్స్ కాపీలు ఒక్కొక్కటి ఉండాలన్నారు. అలాగే ఆర్థోపెడిక్ అయితే 40 శాతం వున్న సర్టిఫికెట్ సరిపోతుందని అన్నారు. అంధులతోపాటు చెవి, ముక్కు గొంతు (ఈ.ఎన్.టి), మానసిక దివ్యాంగులకు 100 శాతం సదరం సర్టిఫికెట్స్ ఉండాలన్నారు. బస్సు పాసు మూడేళ్లకు 100రూపాయలు చెల్లించాలన్నారు. వివరాలకు 7382915056ను సంప్రదించాలని కోరారు.

డిగ్రీ కళాశాలలో ఉచిత కంప్యూటర్ శిక్షణ

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కిల్ హబ్ సెంటర్లో ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్ కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. కంప్యూటర్ కోర్స్ మూడు నెలలు కాల వ్యవధి అన్నారు. కంప్యూటర్ కోర్సు నందు ఉచితంగా శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్, ఉపాధి కల్పిస్తామని స్కిల్ హబ్ ఎస్.పి ఓ.సి అప్పలనాయుడు, స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు స్థానిక కళాశాల స్కిల్ హబ్ నందు గాని 9494791935కి గాని సంప్రదించాలన్నారు.

రామ్మూర్తి నాయుడుకి ఘన నివాళి

విశాలాంధ్ర - కోటవురట్ల: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు అకాల మరణం బాధాకరమని మండల టీడీపీ అధ్యక్షులు జానకి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు కొంతసేపు మౌనం పాటించి రామ్మూర్తి నాయుడు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన అకాల మరణం పార్టీకి తీరని లోటని ఆయన పార్టీకి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోటవురట్ల ఎంపీటీసీ పీవీ సూర్యరావు, టీడీపీ సీనియర్ నాయకులు సుంకర బాబ్జి, చిటికెల సత్యనారాయణ, జానకి శివ, కోటి, పదిలం గోవిందు పాల్గొన్నారు.



రైతులకు, కార్మికులకు వ్యతిరేకంగా కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలను నిలిపివేయాలి

విశాలాంధ్ర - అనకాపల్లి: రైతులకు, కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను నిలిపివేయాలని, మరికొన్ని సమస్యలపై ఈనెల 26న జిల్లా కేంద్రంలో నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చ, ట్రేడ్ యూనియన్స్ పిలుపునిచ్చింది. ఆదివారం స్థానిక కోదుగంటి గోవిందరావు భవనంలో సంయుక్త కిసాన్ మోర్చ, కార్మిక సంఘాల ఐక్యవేదిక సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో 26న అనకాపల్లిలో చేపట్టబోయే నిరసన కార్యక్రమం సంబంధించి గ్రామీణ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాలపై చర్చించారు. సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సంయుక్తంగా దేశవ్యాప్తంగా చేపడుతున్న కార్యక్రమాలలో రైతులు, కార్మికులు, కూలీలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఉమ్మడిగా పిలుపు నిచ్చారు. పార్లమెంట్ సాక్షిగా దేశ ప్రధాని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని, కార్మికుల 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికుల గొంతు కోసే విధానాలను మానుకోవాలన్నారు.

కార్యక్రమంలో ఎస్కేయం, టియు జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కర్రి అప్పారావు, గాడి బాలు, వైన్ భద్రం, ఆర్.శంకర్రావు, కోరుబిల్లి శంకర్రావు, రంగారావు, శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

బోర్ వెల్స్ ప్రారంభం

విశాలాంధ్ర - నాతవరం: నాతవరం మండలం గుమ్మడిగొండ, చినజగ్గంపేట గ్రామాల్లో తుని నాసా, యలమంచిలి నీ లైఫ్, అమెరికా దేశం నుండి వెల్స్ ఫర్ లైఫ్ డైరెక్టర్ మైక్ వైజర్ ఆధ్వర్యంలో ఆదివారం బోర్ వెల్స్ ప్రారంభోత్సవం చేశారు. న్యూ లైఫ్ సంస్థ డైరెక్టర్ రాజా కులపతి మాట్లాడుతూ ఇప్పటివరకు అనకాపల్లి జిల్లాలో 1000 చేతి బోర్లు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా దళిత ప్రగతి ఐక్య సంఘం అధ్యక్షులు కొండ్రు మరిడయ, నాసా సంస్థ సిబ్బంది వెంకటరత్నం, శ్రీను, గోపి పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో వైసీపీ మాటే చెల్లుబాటు

తీరు మారని అధికారులు

విశాలాంధ్ర - కే.కోటపాడు: అధికారం మారింది.. మంచి రోజులు వచ్చాయి... ఏ పనైనా త్వరగా చేసుకోవచ్చన్న టీడీపీ చోటామోటా నాయకులు ఇక్కడ అధికారుల తీరు చూసి విస్తుపోతున్నారు. గత వైసీపీ పాలనలో టీడీపీ నాయకులకు ప్రభుత్వ కార్యాలయాల మెట్లు ఎక్కే పరిస్థితి ఉండేది కాదు. అప్పట్లో వైసీపీ వారి పెత్తనం కొనసాగేది. ఎప్పటికప్పుడు అధికారులు వారికి సలాం కొట్టేవారు. ఎవరైనా వైసీపీ నాయకుల మాట వినకపోతే క్షణాల్లో బదిలీ అయి పోవాల్సిందే ! అంత భయం ఉండేది వారికి. మరి ఇప్పుడు టీడీపీ పార్టీ మండల నాయకులు సైతం అధికారులను బ్రతిమిలాడుకుని పనులు చేసుకోవాల్సి వస్తుంది. ఇక గ్రామస్థాయి లీడర్లను పట్టించుకునే నాధుడే లేడు. ఏదైనా సమా చారాన్ని అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని పలువురు అంటున్నారు. ఇందుకు ప్రధాన కారణం గత ప్రభుత్వంలో పని చేసిన అధికారులు అనేకమంది తిరిగి ఏదో విధంగా మరలా ఇక్కడికి చేరారు. గత పరిచయాలు దృష్ట్యా ఇప్పటికీ వైసీపీ నాయకులకు క్షణాల్లో పనులు చేస్తున్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే మాజీ ఉపముఖ్య మంత్రి మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాల నాయుడు మండలాల వారీగా అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఉండే నాయకులను పేరుపేరునా అధికారులకు పరిచయం చేసి వారి పనులు వెంటనే చేయాలని ఆదేశాలు ఇచ్చారు. టీడీపీ పార్టీకి చెందిన వారు ఆఫీసుల్లో కనిపించకూడదని అప్పట్లో హుకుం జారీ చేశారు. ఫలానా అధికారి పనిచేయడం లేదని స్థానిక నాయకుల నుండి ఫిర్యాదు రాకూడదని అధికారులకు స్పష్టం చేశారు. అదే పద్ధతి ఉంటుందనుకున్న తెలుగుదేశం నాయకులకు ఇప్పుడు పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నాయి. అప్పట్లో కింద స్థాయి నాయకుడు వచ్చినా ఎంతో గౌరవంగా మాట్లాడే అధికా రులు ఇప్పుడు నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నారని పలువురు వాపోతున్నారు. అధికారం వచ్చిందన్న సంతోషం లేదని ఒక మాజీ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏ కార్యాలయానికి వెళ్లినా ఇప్పటికీ వైసీపీ వారే కనిపిస్తున్నారని తెలుగుదేశం వారిని గుర్తించటం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

టీడీపీ ఇన్‌చార్జి ప్రగడకు సత్కారం

విశాలాంధ్ర - మునగపాక : స్థానికపాటి దిబ్బ మూల సంఘం కార్తీక మాసం వన భోజ నాలు సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రహదారులు డెవ లప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, యలమంచిలి నియోజక వర్గం టీడీపీ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావును, రాష్ట్ర గవర వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావును, రాష్ట్ర మాదిగ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగ బూషణంను మునగపాక పాటిదిబ్బ మూల సంఘం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్య నిర్వాహక కార్యదర్శి దాడి ముసిలినాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జి మొల్లేటి సత్యనారాయణ, మండల లోకేష్ యువసేన అధ్యక్షులు దాడి అప్పలనాయుడు, యలమంచిలి నియోజకవర్గం బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి వెలగా మురళీ నరసింగరావు, టీడీపీ సీనియర్ నాయకులు వేగి రమణ బాబు, పాటి దిబ్బ మూల సంఘం అధ్యక్షులు పెంటకోట సూరిబాబు, దాడి మహాలక్ష్మీనాయుడు, గ్రామ టీడీపీ అధ్యక్షులు బొడ్డేడ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - వి.మాడుగుల: 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా మాడుగుల గ్రంథాలయా ధికారి యడ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. ఈ మేరకు ఆదివారం ఉదయం వివిధ జాతీయ నాయకులు మహాత్మ గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతా రామరాజు, భగత్ సింగ్, బిఆర్ అంబేద్కర్ మొదలగు ప్రముఖ దేశ నాయకులకు ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు దేశ నాయకులు యొక్క జీవిత విశేషాలు, వారి యొక్క సేవలు గూర్చి వివరించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో పి.బాబురావు, బి.ప్రసాద్, వివిధ గ్రామ పెద్దలు, గ్రం థాలయ సిబ్బంది, కే.జగన్ టీచర్, రమేష్ టీచర్ పాల్గొన్నారు.

నారా రామ్మూర్తి నాయుడు మృతి బాధాకరం

విశాలాంధ్ర - అచ్యుతాపురం: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తమ్ముడు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతి బాధాకరమని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ప్రగడ టిడిపి నాయకులతో కలిసి నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రగడ మాట్లాడుతూ నారా రామ్మూర్తి నాయుడు మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మేరుగు అరుణ అప్పలనాయుడు, కొవిరి బంగారయ్య, లాలం సత్తిబాబు, ఆడారి సాంబశివరావు తదితరులు ఉన్నారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి
ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

విశాలాంధ్ర - అచ్యుతాపురం: మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ 2 కె, 5 కె రన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గంజాయి నిర్మూలనకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. క్రీడలలో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ గణేష్, ఎస్ఐ సుధాకర్, ప్రశాంతి విద్యాసంస్థల చైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్, మాజీ సర్పంచ్ ద్వారపురెడ్డి బాబ్జి, సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు, జనసేన నాయకులు బైలపూడి శ్రీరామదాసు తదితరులు పాల్గొన్నారు.

కరకలో జగనన్న లే అవుట్ స్థలం కబ్జా



విశాలాంధ్ర - బుచ్చయ్య పేట: మండలంలోని కరక గ్రామంలో జగనన్న కాలనీ స్థలాన్ని ఆక్రమించుకుని ఆ స్థలంలో గ్రామానికి చెందిన వ్యక్తి సరుగుడు మొక్కలు వేసి వ్యవసాయం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వ భూమిని సేకరించి లేఅవుట్ తయారు చేసి సుమారు 15 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలిచ్చారని కానీ అవి ఊరికి దూరంగా ఉందన్న కారణంతో అక్కడ ఎవరూ ఇల్లు నిర్మించుకోక పోవడంతో ఖాళీగా ఉన్న స్థలాన్ని స్థానికుడైన యన్నంశెట్టి దేవుడు అనే వ్యక్తి ఆక్ర మించుకొని వ్యవసాయం చేస్తున్నా సరే రెవిన్యూ సిబ్బంది పట్టించుకోలేదు. ఇకనైనా అధికారులు ఆక్రమణకు గురైన లే అవుట్ స్థలాన్ని కబ్జా కోరలు నుండి విడిపించి కబ్జా దారుడిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో ఆదివారం స్థానిక సుబ్బిరామిరెడ్డి కల్యాణ మండపంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ అనకాపల్లి వారి సౌజన్యంతో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 99వ జన్మదిన వేడుకలు సందర్భంగా నక్కపల్లి సత్యసాయి భజన మండలి వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 132 మంది కంటి రోగులకు పరీక్షలు చేయగా 35 మందిని కంటి ఆపరేషన్‌కు ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. కంటి నరాలు చికిత్స కోసం 1, కంటి పై పొర చికిత్స కోసం 2, కంటి నీటి కాసుల చికిత్స కోసం 1, కంటి రెప్పల చికిత్స కోసం 1, చిన్నపిల్లల కంటి చికిత్స కోసం 1, వీరిని ప్రత్యేకంగా మా వద్ద ఉన్న స్పెషలిస్టులు (ప్రముఖ డాక్టర్లు)చే ఆసుపత్రిలో చికిత్స చేయుటకు రిఫర్ చేస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి సత్యసాయి భజన మండలి సభ్యులు కక్కిరాల సురేష్ సాయిరాం, కొత్త రాము, కొత్త భగవాన్, పోలినాటి నానాజీ, నున్న విశ్వేశ్వరరావు. సురేష్, ఎస్ఎన్ శర్మ, శంకర్ ఫౌండేషన్ డాక్టర్ సువర్ణ, శంకర్ ఫౌండేషన్ క్యాంపు మేనేజర్ ఎం.అరుణ్ కుమార్, నర్సింగ్ స్టాఫ్ లావణ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రూ.25 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలం అవురువాడ పంచాయతీ చివారు సీతబందల నేచరల్ స్టోన్స్ గ్రానైట్ క్వారీలో హెయిర్ కంపరేజర్ ట్రాక్టర్ బోల్తా పడి రావికమతం మండలం బుడ్డిబంద గ్రామానికి చెందిన కిముదు రాము (35) మృతి చెందాడని, ఆ కుటుంబానికి రూ.25లక్షలు చెల్లించాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఇరటా నరసింహమూర్తి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాము భార్య కిమ్ముదు రాజేశ్వరి ఇద్దరు పిల్లలు తల్లి తండ్రి రాజమండ్రిలో కూలి పని నిమిత్తం జీవనోపాధి సాగిస్తున్నారన్నారు. ఆ కుటుం బానికి 25 లక్షలు పరిహారం చెల్లించాలని, క్వారీ యాజ మాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. మాడుగుల, రావికమతం మండలాల్లో గ్రానైట్ క్వారిల్లో ఎటువంటి జాగ్రత్తలు పాటించడం లేదన్నారు. దీని వలన ఇప్పటికే చాలా మంది క్వారీల్లో చని పోవడం జరిందన్నారు. అయినప్పటికీ ఏ ఒక్కరికి పరిహారం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఇష్టానుసారంగా వ్యహరి స్తున్నారని తెలిపారు. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు అయినా యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టి బాధితులకు సరైన పరిహారం చెల్లించాలన్నారు.

టీడీపీ సభ్యత్వంతో కార్యకర్త కుటుంబానికి భరోసా

విశాలాంధ్ర - పరవాడ: టీడీపీ సభ్యత్వంతో కార్యకర్తలకు గుర్తింపు, భరోసా ఉంటాయని జీవీఎంసీ 79వ వార్డు కార్పోరేటర్ రౌతు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం లంకెలపాలెంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రౌతు మాట్లాడుతూ ఎన్టీఆర్ తర్వాత నారా చంద్రబాబు నాయుడు పార్టీని ముందుకు తీసుకెళ్తూ అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారన్నారు. ఇప్పటికే 70 లక్షలకు పైగా సభ్యత్వంతో దేశంలోనే బలమైన పార్టీగా ఎదిగిం దన్నారు. కార్యకర్తలకు ఏ పార్టీలో నేనంతగా తెలుగు దేశం పార్టీయే ఇన్స్యూరెన్ పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి గతంలో రూ.2లక్షలు ఉండే ప్రమాద బీమాను రూ.5లక్షలకు పెంచిందన్నారు. ప్రమాద వశాత్తు మరణిస్తే మట్టిఖర్చుల కోసం తక్షణ సాయంగా రూ.10వేలు అందించడంతో పాటు కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ పార్టీ సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుర్రం నాయుడు, స్కూల్ కమిటీ చైర్మన్ గుర్రం రాజు, నాయకులు మాడిస వెంకట్రావు, గంగిరెడ్డి శ్రీను, దాసరి గణేష్, ఎర్ర సూర్యనారాయణమ్మ, సుత్తి అప్పారావు, గుర్రం బాబురావు, ఉగ్గిన అప్పారావు, కరణం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ప్రకాష్‌లో ఉల్లాసంగా... ఉత్సాహంగా

విశాలాంధ్ర - పాయకరావుపేట: శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థులు స్పైస్ (శ్రీ ప్రకాష్ ఇంటర్ క్రియేటివ్ ఎనర్జీస్) ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు విద్యార్థినులు ఉదయం నుండి సాయంత్రం వరకు ఆట పాటలతో అందరినీ అలరించారు. విద్యార్థులకు తమ దైనందిన కార్యక్రమాలకి విభిన్నంగా ఒకరోజు పూర్తిగా ఆట పాటలతో గడపాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భానుమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



శరవేగంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు

విశాలాంధ్ర - మునగపాక: మండలంలోని నాగులపల్లి గ్రామంలో ఇందిరా నగర్‌లో గత పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన అభివృద్ధికి నోచుకోని రోడ్లు నిర్మాణం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శరవేగంగా జరగడం పట్ల గ్రామంలో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు మళ్ల భవాని శంకర్, పెతకంశెట్టి రాజునాయుడు, భీమిశెట్టి వెంకట సత్యనారాయణ, మొల్లేటి ఆదినారాయణ, జనసేన వీర మహిళ కుర్రు సరోజినీ, దాడి రాము, బొడ్డేడ మోహన్‌రావు, కొణతాల రమేష్, పెంటకోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రగడ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - నక్కపల్లి /యస్.రాయవరం: ప్రగడ వారి ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలోని వివిధ జిల్లాలకు చెందిన ప్రగడ వారి కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్డు భవనాల కార్పొరేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రగడ వారు కుటుంబ సభ్యులు అందరూ ఆర్థికంగా అభివృద్ధి చెంది ప్రజలకు సేవ చేయాలని కోరారు. తనకు పదవి వచ్చి మొదటి సమావేశం తమ కుటుంబ సమ్మేళనం కావడం ఎంతో అదృష్టమని పేర్కొన్నారు. తన సేవ కష్టాన్ని చూసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని అన్నారు. అంతకుముందు ఈ సమ్మేళనంకు వచ్చిన ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల నుండి వచ్చిన వారు కుటుంబ విశేషాలు గురించి వివరించారు. కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు మొదటిసారిగా నక్కపల్లి మండలానికి రావడంతో మండల టీడీపీ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్, సీనియర్ నాయకుడు కొప్పిశెట్టి బుజ్జి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపమాక గ్రామ సర్పంచ్ ప్రగడ వీరబాబు, ప్రగడ వారి కుటుంబ సమ్మేళన నిర్వాహకులు ప్రగడ దుర్గాప్రసాద్, ప్రగడ చక్రధర్‌రావు, జగన్నాథరావు, ప్రగడ చక్రి, ప్రగడ తులసి నాయుడు పాల్గొన్నారు.

సామూహిక నూనె గింజలు ప్రదర్శన



విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: సామూహిక భూనె గింజల ప్రదర్శన క్షేత్రంలో భాగంగా ఆయిల్ సీడ్స్ జాయింట్ సెక్రటరీ అజిత్ కుమార్ సాహు కృషి విజ్ఞాన కేంద్రం కొండెంపూడిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూనె గింజల విస్తీర్ణం పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయిల్ ఫామ్ విస్తీర్ణం కూడా పెంచవలసిన అవసరం వుందన్నారు. రైతులలో చైతన్యం పెంపొందించాలని అధికారులను రణవీర్ సింగ్ కోరారు. అలాగే గిరిజనులలో ప్రాముఖ్యమైన పంట వలిసెలు అధిక శాతంలో సాగు చేసి నూనె గింజలలో అంతరించిపోతున్న ఈ పంటను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, కొండెంపూడి సమన్వయ కర్త డా. ఎన్. రాజ్ కుమార్ కృషి విజ్ఞాన కేంద్రంలో నూనెగింజం సామూహిక ప్రదర్శిన క్షేత్రాలు ఏవిధంగా అదులు చేయబడుతున్నాయో వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం కొండెంపూడి శాస్త్రవేత్తలు డా. ఎన్.సత్తిబాబు, డా.బి.విమల, సౌజన్య, డా.ఎస్. కిషోర్, డా.ఎ.పి.బాబు పాల్గొన్నారు.